DD9 వార్త
18-10-2025
తెలుగు దినపత్రిక

## అంబర్‌పేటలో బీసీ ర్యాలీ.. కింద పడిపోయిన వీహెచ్



హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంద్ ంప్రశాంతంగా కొనసాగుతున్నది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ బీసీ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ అంబర్‌పేటలో అఖిలపక్ష నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందులో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, సీనియర్ నేత వీ. హనుమంత రావు కాంగ్రెస్‌తోపాటు బీఆర్ఎస్, సీపీఐ, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. బ్యానర్ పట్టుకుని హనుమంత రావు ర్యాలీ ముందు వరుసలో నడుస్తున్నారు. ఈ క్రమంలో బ్యానర్ కాళ్లకు అడ్డుతగలడంతో ఒక్కసారిగా కిందపడిపోయారు. వెంటనే ఆయన్ను నాయకులు పైకి లేపి సపర్యలు చేశారు.



## కొనసాగుతున్న బీసీ బంద్

హైదరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు చేపట్టిన రాష్ట్ర బంద్ కొనసాగుతున్నది. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో చేపట్టిన ఈ బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ నేతలు పల్లె రవికుమార్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, అంజనేయులు గౌడ్, దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, తుల ఉమ, రాజయ్య యాదవ్ తదితర నేతలు తెలంగాణ భవన్‌లో సమావేశమయ్యారు.





# జూబ్లీహిల్స్‌లో న(వీ)విన

## గెలుపే లక్ష్యంగా క్యాంపేనియన్

- ప్రచారంలో బీసీ నినాదం
- ఎంఐఎం అదనపు బలం
- బిగ్ ఫైట్ కి రంగం సిద్ధం
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్
- ప్రజా మద్దతు పరీక్షగా భావన
- నవీన్ యాదవ్ ఇమేజ్‌కి పరీక్ష
- జూబ్లీ పోరులో పై"చేయి" సాధించే దిశగా అడుగులు
- హస్తానికి సానుకూలంగా పలు అంశాలు
- కాంగ్రెస్ బిఆర్ఎస్ ల మధ్య హెూరాహెూరి సమరం
- సానుభూతిని నమ్ముకున్న టిఆర్ఎస్
- బీసీ నినాదం విషయంలో కారుకు మైనస్

హైదరాబాదులో రెండు ప్రధానమైన రాజకీయ పక్షాలు ప్రజా మద్దతు పరీక్షను ఎదుర్కోబోతున్నాయి. అనుకోని పరిస్థితుల్లో వచ్చిన ఒక ఉప ఎన్నిక రాష్ట్ర రాజకీయాలను హీటెక్కిస్తోంది. అటు అధికార పార్టీతో పాటు ఇటు ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ఎస్ కు సైతం ఈ ఉపఎన్నిక కత్తి మీద సాములా మారింది. ఇరు పార్టీలకు ఇదొక ప్రతిష్టాత్మకమైన ఎన్నిక. ఈ ఎన్నికలో టిఆర్ఎస్ పార్టీకి గెలుపు అనివార్యం. అధికార పార్టీకి ప్రజా మద్దతు పరీక్ష. దీంతో ఇరు పార్టీలు గెలుపే లక్ష్యంగా రాజకీయంగా వ్యూహాత్మకమైన అడుగులు వేస్తున్నాయి. విమర్శలు ప్రతి విమర్శలతో జూబ్లీహిల్స్ వేడెక్కుతోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఈ ఎన్నిక పైనే చర్చలు సాగుతున్నాయి పైకి గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నప్పటికీ లోపల మాత్రం ఉత్కంఠ భరితమైన పరిస్థితులే నెలకొన్నాయి. పేరుకు ఉపఎన్నికే అయినప్పటికీ రాజకీయాన్ని ఉరుకులు పెట్టిస్తున్న జూబ్లీ ఎన్నిక లో ఎవరు హిట్ కొట్టబోతున్నారనే విషయంపైనే ప్రధానంగా చర్చలు సాగుతున్నాయి. అయితే ఈ ఎన్నికను అధికార కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న పరిస్థితుల్లో తమ పాలన పట్ల ప్రజల్లో నెలకొని ఉన్న అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు ఈ ఎన్నికనే వేదికగా కాంగ్రెస్ పార్టీ భావిస్తున్న నేపథ్యంలో పోరు హెూరాహెూరీ గానే సాగబోతోందనేది అర్థమవుతుంది.


డిడి 9 వార్త హైదరాబాద్

# ఆ తల్లుల మీద ప్రమాణం చెయ్



- జాతర టెండర్ల అవినీతిలో నీ హస్తం లేదా
- నీవి సోషల్ మీడియా పాలి'ట్రి' క్స్
- తట్టలు బుట్టలు ప్రచారంతో మభ్య పెట్టావు..
- స్వచ్ఛంద సంస్థల ఫలాలు వలసలకు పంచావు
- ఇక్కడ ఆదివాసీలకు నీవు చేసింది ఏమీ లేదు
- ఇసుక వ్యాపారంలో బాగుపడుతోంది ఎవరు
- ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకో సీతక్క
- అధికారంలో లేనప్పుడు ఒకలా
- అధికార దర్పం వచ్చాక ఇంకోలా
- అది నీకు మాత్రమే సాధ్యం సీతక్క
- హరీష్ రావుని విమర్శించేంత నీకు లేదు

అక్కల మధ్య మరో యుద్ధం.. మంత్రి సీతక్క పై బిఆర్ఎస్ నాయకురాలు బడే నాగజ్యోతి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బి ఆర్ ఎస్ పై మంత్రి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో నాగజ్యోతి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి అయ్యాక ఆదివాసీలకు నువ్వు చేసింది ఏమిటంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. సీతక్కను కేవలం ప్రచారాల నాయకురాలు గానే ఆమె ఎద్దేవా చేశారు. తట్టలు బుట్టలు మోస్తూ ఫోటోలు తో మభ్య పెట్టే పొలిటికల్ ట్రిక్స్ సీతక్కకే సొంతమనే విధంగా విమర్శలు చేశారు. మంత్రిపై పై నాగజ్యోతి చేసిన విమర్శలు నేపథ్యంలో ములుగు రాజకీయాల్లో కలకలం రేగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరు పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు నేతల మధ్య విమర్శల వార్ జరిగే అవకాశం కనిపిస్తుంది. ముఖ్యంగా ఆయా పార్టీల సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ లు హల్ చల్ చేసే పరిస్థితి మనం చూడవచ్చు



# జూబ్లీహిల్స్‌లో న(వీ)విన్

## గెలుపే లక్ష్యంగా క్యాంపేనియన్







హైదరాబాద్ మహానగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణం నేపథ్యంలో జరగబోతున్న ఉప ఎన్నిక మహాసంగ్రామాన్ని తలపిస్తోంది. అధికార కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షమైన టిఆర్ఎస్ ల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. వాడి వేడి వ్యాఖ్యలతో ఉప పోరు రసవత్తరంగా మారుతుంది. ఇక్కడ రెండు ప్రధాన పార్టీలు గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎన్నిక సైతం ప్రాధాన్యత సంతరించుకుంది.

### అధికార పార్టీకి ప్రజా మద్దతు పరీక్ష

అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగబోతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఒకరకంగా కాంగ్రెస్ పార్టీకి అగ్ని పరీక్ష లాంటిది. సాధారణంగా ఉపఎన్నిక వచ్చిందంటే అధికార పార్టీ కి అవకాశం ఉంటుంది. అయితే ఇక్కడ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అకాల మరణం కారణంగా అనివార్యంగా పరిస్థితిలో వచ్చిన ఈ ఎన్నికలో సానుభూతినే నమ్ముకొని కారు పార్టీ బరిలోకి దిగింది. అయితే ఈ ఎన్నికలను మాత్రం అధికార పార్టీ సైతం సీరియస్ గానే తీసుకుంది. ఒక రకంగా చెప్పాలంటే జూబ్లీ ఉప ఎన్నిక అధికార పార్టీకి సంబంధించి ప్రజా మద్దతు పరీక్ష లాంటిదే . రెండేళ్ల తమ పాలన పట్ల ప్రజలు ఎలా ఉన్నారనే విషయాన్ని ఈ ఉప పోరు స్పష్టం చేస్తుంది అనే భావన కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న నేపథ్యంలో ఒక బలమైన అభ్యర్థిని నిలబెట్టే దిశగా కసరత్తు చేసి చివరకు నవీన్ యాదవును జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దించారు.

నవీన్ పోటీకి దిగిన నేపథ్యంలో అప్పటివరకు గెలుపు ఏకపక్షమే అన్నధీమాతో ఉన్న టిఆర్ఎస్ సైతం అప్రమత్తం కావాల్సి వచ్చింది. నవీన్ యాదవ్ కు ఉన్న ఇమేజ్ తో పాటు యూత్ లో ఆయనకున్న ఫాలోయింగ్ నేపథ్యంలో ఈ పోరు రసవత్తరంగా సాగే దిశగా సాగుతోంది. స్థానిక అభ్యర్థిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పిలిచిన వెంటనే తక్షణమే వాలుతాడని పేరు తెచ్చుకున్న నవీన్ యాదవ్ జూబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు వ్యూహాత్మకంగానే అడుగులు వేస్తున్నారు. అశేష జన వాహిని నడుమ జరిగిన నవీన్ నామినేషన్ ప్రక్రియ కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. గెలుపు ఖాయమనే ధీమా కాంగ్రెస్ క్యాడర్ లో నెలకొంది.



### బీసీ నినాదం.. ఎంఐఎం బలం

జూబ్లీ హిల్స్ ఉపపోరు లో అధికార పార్టీ గెలుపు ధీమాను ప్రదర్శిస్తుంది. ఖ చ్చితంగా ఎన్నికల్లో తాము గెలవబోతున్నామని ధీమాతో కాంగ్రెస్ పార్టీ ఉంది. 42 శాతం బీసీ రిజర్వేషన్ సంబంధించి రేవంత్ ప్రభుత్వం తీసుకున్న సంచలనాత్మక నిర్ణయం ఆ పార్టీకి కొంత మేరకు ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయన్నది రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం. ఒక సాహసోపేతమైన నిర్ణయానికి శ్రీకారం చుట్టిన రేవంత్ రెడ్డిని ఖచ్చితంగా జూబ్లీహిల్స్ ప్రజలు ఆశీర్వదిస్తారని భావన అధికార పార్టీలో నెలకొంది. మరోవైపు సుమారు 30 శాతం వరకు ఓటింగ్ ఉన్న మజ్లిస్ పార్టీ మద్దతు సైతం కాంగ్రెస్ కు ప్రత్యేకించి నవీన్ యాదవ్ కు ఉండడంతో ఇక్కడ కాంగ్రెస్ గెలుపు అనివార్యం అనేది ఆ పార్టీ కుండ బద్దలు కొట్టినట్టుగా చెబుతోంది. మైనారిటీలు సైతం కాంగ్రెస్కు జై కొడితే ఇక్కడ నవీన్ యాదవ్ వైపు ఉపపోరు ఫలితం ఉండబోతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా. మరోవైపు జూబ్లీహిల్స్ లో ఉన్న తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు ఓటింగ్లో కొంత శాతం కాంగ్రెస్ వైపు ఉండే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతుంది. ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగన్ హయాంలో జైలుకు వెళ్లి సందర్భంలో టిఆర్ఎస్ పార్టీ టీడీపీ పట్ల వ్యవహరించిన తీరు ఆ పార్టీ కార్యకర్తలు మర్చిపోలేదు. టిడిపికి మద్దతుగా ఐటీ ఉద్యోగులు ఆందోళన చేపట్ట నేపథ్యంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో టిడిపి శ్రేణుల్లో ఆగ్రహాన్ని తెప్పించాయి. మొదటినుంచి బి ఆర్ ఎస్ పార్టీ చంద్రబాబు నాయుడు పైన పూర్తిస్థాయి వ్యతిరేకతతో ఉంటూ వస్తుంది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ లో ఉన్న టిడిపి శ్రేణులు ఎటువైపు మొగ్గు చూపుతారు అనేది చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి గతంలో టిడిపి లో కీలక నేత కావడంతో ఆయన పై ఉన్న అభిమానంతో కొంతమేరకు టిడిపి ఓటింగ్ కాంగ్రెస్కు పడే అవకాశం ఉండొచ్చని విశ్లేషణలు జరుగుతున్నాయి. మరోవైపు బి ఆర్ ఎస్ పార్టీ సైతం గెలుపు కోసం తీవ్రంగానే కృషి చేస్తుంది. అయితే ఆ పార్టీ కేవలం సానుభూతి అనే అంశాన్ని పరిగణలోకి తీసుకొని గెలుపు పై ఆశలు పెంచుకుంది.. అయితే గతంలో కేటీఆర్ సానుభూతి రాజకీయాలకు సంబంధించి చేసిన కొన్ని వ్యాఖ్యలను కాంగ్రెస్ శ్రేణులు సోషల్ మీడియాలో ప్రచారం చేసి ఇరుకున పడేస్తున్నారు . బిసి నినాదం విషయంలో గులాబీ శ్రేణులు క్రియాశీలకంగా వ్యవహరించలేకపోయారని ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు బీఆర్ఎస్ లో కవిత వివాదం నేపథ్యంలో ఆమె అభిమానులు కచ్చితంగా బి ఆర్ ఎస్ కు వ్యతిరేకంగా ఉంటారని అభిప్రాల నేపథ్యంలో ఈ అంశం కూడా తమకు అవకాశం గా మారుతుందని ఆశాభావాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యక్తపరుస్తుంది. జూబ్లీ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం బి ఆర్ఎస్ హైడ్రా అంశాన్ని ప్రచారంలోకి తెచ్చింది. అయితే హైడ్రా చర్యలపై హైదరాబాద్ వ్యాప్తంగా మిశ్రమ స్పందన ఉండడంతో ఈ ప్రచారానికి పెద్దగా ప్రాధాన్యత ఉండకపోవచ్చునని చర్చలు సైతం జరుగుతున్నాయి. ఇలా అనేక రకాల అంశాలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టేందుకు అవకాశాలుగా ఉన్నాయని అధికార పార్టీ గెలుపు ధీమాన్ని ప్రదర్శిస్తుంది

# ఆ తల్లుల మీద ప్రమాణం చెయ్

హరీష్ రావు పై అకారణంగా నోరు పారేసుకుంటే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మంత్రి సీతక్కను టిఆర్ఎ స్ ములుగు నియోజకవర్గం ఇన్చార్జ్ బడే నాగజ్యోతి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. సోషల్ మీడియా నాయకురాలకు తమ పార్టీ నేతలు విమర్శించే స్థాయి అస్సలు లేదంటూ ఎద్దేవా చేశారు. శనివారం బడే నాగజ్యోతి సీతక్కని లక్ష్యంగా చేసుకొని అనేక విమర్శలు చేశారు. ఆమె పని తీరుపై ప్రశ్నల వర్షం కురిపించారు. తాజాగా మేడారం టెండర్ వ్యవహారంలో చోటు చేసుకున్న కమిషన్ల వివాదంలో సీతక్కకు సైతం భాగస్వామ్యం ఉందనే రీతిలో విమర్శ చేశారు. ఆ తల్లుల మీద ప్రమాణం చేసి మేడారం టెండర్ల వివాదంలో సంబంధం లేనట్లుగా చెప్పగలవా సీతక్క అంటూ ప్రశ్నించారు. మరి దీనిపై సీతక్క ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి. మేడారం వేదికగా నాగజ్యోతి ఛాలెంజ్ ను సీతక్క స్వీకరిస్తారా.. వెనకడుగు వేస్తారా అనేది అటు ప్రజల్లోనూ ఇటుపార్టీల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వాన్ని ఇరకాటం పెట్టిన మేడారం వివాదంలో సీతక్కకు సైతం ప్రమేయం ఉందనేలా బిఆర్ఎస్ చేసిన విమర్శపై ఖచ్చితంగా సీతక్క సమాధానం చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది. ములుగు జిల్లాలో అన్ని రంగాల్లో వెనకబడి ఉన్న ఆదివాసీలపై సీతక్కది కేవలం సవతి తల్లి ప్రేమ మాత్రమే అని నాగజ్యోతి యద్దేవా చేశారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా తీసుకొచ్చిన ఫలాలన్నీ చత్తీస్గడ్ వలస ఆదివాసీలకి అందిస్తూ ఇక్కడి గిరిజన బిడ్డలను పట్టించుకోవడం లేదంటూ విమర్శించారు. మంత్రి సీతక్క ఇలాకాలో విద్యా వైద్యం ఐటిడిఏ పనితీరు సరిగా లేకున్నా పట్టింపులేనట్లుగానే మంత్రి వ్య వరిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా అనేక సమస్యలపై గగ్గోలు పెట్టి ఇప్పుడు మంత్రి అయ్యాక ఆయా సమస్యలను గాలికి వదిలేసిన సీతక్క వ్యవహారాన్ని ఏమనాలో ప్రజలే ఆలోచించాలన్నారు. ఆదివాసీలకు లాభం చేకూర్చే ఇసుక ర్యాంపుల్లో ఎవరు బాగుపడుతున్నారో ప్రజలకు తెలుసని సీతక్క కూడా ఆత్మ పరిశీలన చేసుకోవాలని నాగజ్యోతి సూచించారు. హరీష్ రావు పై మరోసారి నోరు జారితే పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉ ం ట ా య ్ ం ట ా హెచ్చరించారు. ప్రస్తుతం నాగజ్యోతి సీతక్క లక్ష్యంగా చేసిన విమర్శలు ప్రశ్నలు సవాళ్లు సోషల్ మీడియా వేదికగా వాట్సప్ గ్రూపులో చెక్కలు కొడుతున్నాయి

